





### ఏపీపీఎస్సీ గ్రూప్-4, పేపర్-2





# సెక్రటేరియల్ ఎబిలిటీస్ - 1996


కింద ఉన్న 1-5 ప్రశ్నల్లో మూడు బొమ్మలున్నాయి. వీటి తర్వాత నాల్గో బొమ్మ ఏది వస్తుందో గుర్తించండి.

1. 


1) 
2) 
3) 
4) 


2. 


1) 
2) 
3) 
4) 


3. 


1) 


2) 


3) 


4) 


4. 


1) 

2) 

3) 

4) 

5. 

1) 

2) 

3) 

4) 

6 నుంచి 11 ప్రశ్నల్లో  కొన్ని అంకెలిచ్చారు. వాటిలోని '?' గుర్తు గల ప్రదేశంలో సరైన దాన్ని గుర్తించండి.

6. ?, 13, 17, 12, 18, 11, 19

1) 12 2) 16 3) 15 4) 10

7. 212, 179, 146, 113, ?

1) 91 2) 79 3) 80 4) 112

8. 3, 8, 19, 41, ?, 187

1) 42 2) 86 3) 87 4) 80

9. 11, 22, 45, ?

1) 92 2) 97 3) 90 4) 80

10. 2, 7, 17, ?, 77

1) 27 2) 37 3) 47 4) 57

**11. 1, 6, 17, 56, ?**

1) 229 2) 206 3) 156 4) 227

**12. ఓ క్రికెట్ మ్యాచ్‌లో B టీమ్ చేసిన మొత్తం పరుగుల్లో 2/3 వంతు పరుగులు A టీమ్ చేసింది. A టీమ్ చేసిన పరుగుల్లో సగం శ్రీకాంతే చేశాడు. B టీమ్ 300 పరుగులు చేసినట్లైతే శ్రీకాంత్ పరుగులు ఎన్ని ?**

1) 50 2) 100 3) 150 4) 200

**13. కింది అక్షరమాలలో క్రమంగా లేని దాన్ని గుర్తించండి.**

1) BCREF 2) GHSJK 3) LMAOP 4) QRUTU

**14. BELL ,కు సంబంధించి SOUND లాగా LAMP కు సంబంధించిందేది?**

1) మంట 2) కాంతి 3) బల్బు 4) కొవ్వొత్తి

**15. A + B = 90; B + C = 40; C + A = 110; అయితే C విలువెంత?**

1) 20 2) 30 3) 35 4) 15

**16. FAMILY ను HCOKNA అని రాస్తే, SAMPLE అనే పదాన్ని ఎలా రాయాలి?**

1) UCNGOR 2) UNCGOR 3) UCORNG 4) UCRNGO

17. A + B = 60, A + B + C = 90, అయితే C విలువెంత?

1) 20 2) 70 3) 30 4) 10

18. A + B + C = 36, A + B = 20 అయితే C విలువెంత?

1) 16 2) 6 3) 4

4) C విలువను కనుక్కోలేము

SAKSHI

**19 నుంచి 21 ప్రశ్నల్లో రెండు ప్రకటనలు ఉన్నాయి. వాటి కింద నిష్కర్షగా చెప్పిన అంశం ఉంది. నిష్కర్ష గా చెప్పిన అంశానికి, కింద ఇచ్చిన నాలుగు ప్రత్యామ్నాయాల్లో సరైనది గుర్తించండి.**

19. ఎ) ఆరోగ్యానికి కూరగాయలు మంచివి.
    బి) జున్ను కూరగాయల్లో చేరదు
    నిష్కర్ష: జున్ను ఆరోగ్యానికి మంచిది కాదు.
    1) నిష్కర్ష చెప్పిన అంశాన్ని ప్రకటన (ఎ) బలపరుస్తుంది.
    2) నిష్కర్ష చెప్పిన అంశాన్ని ప్రకటన (బి) బలపరుస్తుంది.
    3) నిష్కర్ష చెప్పిన అంశాన్ని ప్రకటన (ఎ), (బి)లు బలపరుస్తాయి.
    4) ప్రకటన (ఎ) గానీ, ప్రకటన (బి) గానీ నిష్కర్షగా చెప్పిన అంశాన్ని బలపరచదు.

20. ఎ) ఉదయాన్నే లేవడం ఆరోగ్యానికి మంచిది.
    బి) ఆదిత్య ఉదయాన్నే లేస్తాడు.
    నిష్కర్ష: ఆదిత్యది మంచి ఆరోగ్యం.
    1) నిష్కర్ష చెప్పిన అంశాన్ని ప్రకటన (ఎ) బలపరుస్తుంది.
    2) నిష్కర్ష చెప్పిన అంశాన్ని ప్రకటన (బి) బలపరుస్తుంది.
    3) నిష్కర్ష చెప్పిన అంశాన్ని ప్రకటన (ఎ), (బి)లు బలపరుస్తాయి.
    4) ప్రకటన (ఎ) గానీ, ప్రకటన (బి) గానీ నిష్కర్షగా చెప్పిన అంశాన్ని బలపరచదు.

21. ఎ) క్యూ సోదరుడు పి
    బి) ఇ సోదరుడు ఆర్
    నిష్కర్ష: క్యూ అబ్బాయి కావచ్చు లేదా అమ్మాయి కావచ్చు.
    1) నిష్కర్ష చెప్పిన అంశాన్ని ప్రకటన (ఎ) బలపరుస్తుంది.
    2) నిష్కర్ష చెప్పిన అంశాన్ని ప్రకటన (బి) బలపరుస్తుంది.
    3) నిష్కర్ష చెప్పిన అంశాన్ని ప్రకటన (ఎ), (బి)లు రెండూ బలపరుస్తాయి.
    4) ప్రకటన (ఎ) గానీ, ప్రకటన (బి) గానీ నిష్కర్షగా చెప్పిన అంశాన్ని బలపరచదు.

22. ఎ) భాష్పీభవనం చల్లదనాన్ని కల్గిస్తుంది.
    బి) ఆవు పాలు చాలా చల్లన
    నిష్కర్ష: ఆవులు చాలా చల్లటి పాలు ఇస్తాయి.
    1) నిష్కర్ష చెప్పిన అంశాన్ని ప్రకటన (ఎ) బలపరుస్తుంది.

2) నిష్కర్ష చెప్పిన అంశాన్ని ప్రకటన (బి) బలపరుస్తుంది.

3) నిష్కర్ష చెప్పిన అంశాన్ని ప్రకటన (ఎ), ప్రకటన (బి) రెండూ బలపరుస్తాయి.

4) ప్రకటన (ఎ) గానీ, ప్రకటన (బి) గానీ నిష్కర్షగా చెప్పిన అంశాన్ని బలపరచదు.

**23 నుంచి 26 ప్రశ్నల్లో ఓ నిర్ధారణ బలపరుస్తూ చెప్పారు. ప్రతి ప్రశ్నకు నాలుగు వాక్యాలున్నాయి. వాటిలో ఏది నిర్ధారణను బలపరుస్తుందో గుర్తించండి.**

**23. ఈ వ్యక్తి నిజాయితీపరుడు కాదు. అందువల్ల అతను విజయం సాధించలేడు.**

1) నిజాయితీపరులందరు విజయం సాధిస్తారు.

2) విజయవంతులు నిజాయితీపరులై ఉంటారు.

3) విజయవంతులైనవారు నిజాయితీపరులు

4) విజయవంతులందరూ నిజాయితీపరులు

**24. అతడు ఓ శాస్త్రజ్ఞుడు. అందువల్ల ఓ మంచి కావ్యాన్ని రాయలేడు.**

1) శాస్త్రజ్ఞుల్లో చాలామంది కావ్యాన్ని రాయలేరు

2) మంచి కావ్యాన్ని రాయలేని వారిలో కొంతమంది శాస్త్రజ్ఞులు

3) ఏ శాస్త్రజుడూ మంచి కావ్యాన్ని రాయలేడు

4) మంచి కావ్యాన్ని రాయలేని వారందరూ శాస్త్రజ్ఞులే

**25. అతడు ఆసియా ఖండానికి చెందినవాడు కాదు. కాబట్టి భారతీయుడు కాదు.**

1) కొంతమంది భారతీయులు ఆసియా ఖండానికి చెందినవారు.

2) కొంతమంది భారతీయులు ఆసియా ఖండానికి చెందనివారు.

3) భారతీయులందరూ ఆసియా ఖండానికి చెందినవారు.

4) భారతీయులందరూ ఆసియా ఖండానికి చెందనివారు.

**26. రాముడు అమెరికాలో విద్యనభ్యసించాడు కాబట్టి ఆంగ్లంలో బాగా మాట్లాడుతాడు.**

1) ఆంగ్లంలో బాగా మాట్లాడే వారందరూ అమెరికా దేశస్థులు.

2) అమెరికాలో విద్యనభ్యసించిన కొందరు ఆంగ్లంలో బాగా మాట్లాడతారు.

3) ఆంగ్లం బాగా మాట్లాడే చాలామంది అమెరికాలో విద్యనభ్యసించిన వారే.

4) అమెరికాలో విద్యనభ్యసించిన వారందరు ఆంగ్లంలో బాగా మాట్లాడతారు.

27. A కంటే B రెండు సంవత్సరాలు చిన్నవాడు. పది సంవత్సరాల కింద వారి సగటు వయసు 9 సంవత్సరాలు. ఐతే A ప్రస్తుత వయసెంత?

1) 20 సంవత్సరాలు    2) 18 సంవత్సరాలు
3) 25 సంవత్సరాలు    4) 13 సంవత్సరాలు

28. 40 మంది విద్యార్థులున్న తరగతిలో 23 మంది భౌతికశాస్త్ర, 20 మంది గణితశాస్త్ర విద్యార్థులున్నారు. గణితశాస్త్రం, భౌతికశాస్త్రం రెండూ చదివే విద్యార్థులెంతమంది?

1) 3    2) 6    3) 9    4) 20

29. (23.5 + 47) 39.5 = ?

1) 2765    2) 1880    3) 2784.5    4) 2800

30. రెండు అంకెల సంఖ్యలో వాటి మొత్తం 9. ఈ సంఖ్యకు 45 కలిపినట్లైతే దానిలోని అంకెలు తారుమారవుతాయి. ఆ సంఖ్య గుర్తించండి?

1) 36    2) 63    3) 27    4) 72

31. ఓ తరగతిలో A, B, C, D, F అనే విద్యార్థులు ఈ విధంగా కూర్చున్నారు. D కి ఎడమ పక్కన A కూర్చున్నాడు. D విద్యార్థి F కి కుడిపక్కన కూర్చున్నాడు. C విద్యార్థి A కి ఎడమ పక్కన, B విద్యార్థి D కి కుడి పక్కన కూర్చున్నాడు. E ఎడమ పక్కన కూర్చున్నట్లైతే C , D కి మధ్య ఎంతమంది కూర్చున్నారు?

1) 4    2) 3    3) 2    4) 1

32. $\frac{2-\sqrt{3}}{2+\sqrt{3}}$ వర్గమూలం నాల్గు దశాంశ స్థానాల వరకు ?

1) 0.2679    2) 0.6297    3) 0.7962    4) 1.7321

33. దీర్ఘచతురస్రాకార పొలం చుట్టుకొలత 80 మీటర్లు. దీని పొడవు, వెడల్పు మధ్య గల భేదం 10 మీటర్లు. అయితే వైశాల్యం?

1) 375 చ.మీ.    2) 750 చ.మీ.    3) 537 చ.మీ.    4) 357 చ.మీ.

34. నిటారు రోడ్డుపై ఓ బిందువు నుంచి ఇరువైపుల ఉన్న భవనాల ఊర్ధ్వ కోణాలను ఓ వ్యక్తి 60, 30 గా చూశాడు. ఆ భవనాల ఎత్తు వరుసగా 103 , 9 అడుగులు అయినట్లైతే ఆ రోడ్డు వెడల్పు?

1) 25.6 అ  2) 15.6 అ  3) 12.6 అ  4) 11.6 అ

35. శ్రేణి $\frac{3}{1.2}+\frac{8}{23}+\frac{7}{3.4}$ లో పదో పదం?

1) $\frac{21}{10.11}$  2) $\frac{21}{10.13}$  3) $\frac{21}{11.5}$  4) $\frac{21}{5.13}$

36. ఓ పరీక్షలో 12 మంది విద్యార్థుల సరాసరి మార్కులు 60. అత్యధిక, అత్యల్ప మార్కులు పొందిన విద్యార్థుల మార్కుల భేదం 30. మిగతా 10 మంది విద్యార్థుల సరాసరి మార్కులు 59 అయినట్లైతే అత్యధిక మార్కులు పొందిన విద్యార్థి మార్కులు?

1) 90  2) 80  3) 95  4) 100

37. $\frac{5\frac{1}{2}}{4\frac{3}{4}-3\frac{1}{3}}\times\left(8\frac{1}{2}\right)\div 4\frac{1}{8}$ సూక్ష్మీకరించగా వచ్చే విలువ?

1) 4  2) 5  3) 3  4) 8

38. $x^4 + x^3 + x^2 + ax + 1$ కు $x+1$ ఒక కారణాంకమైతే $a =$

1) –2  2) –1  3) 1  4) 2

39. $x = 2-\sqrt{3}$ అయితే $x+\frac{1}{x}=?$

1) $2\sqrt{3}$  2) $2+\sqrt{3}$  3) 4  4) $\sqrt{\frac{3}{2}}$

40. ఓ పుస్తకాల దుకాణంలో ₹ 100 మించిన ధర ఉన్న ప్రతి పుస్తకం మీద 20% డిస్కౌంట్ ఇస్తారు. ఇతర పుస్తకాల మీద 10% డిస్కౌంట్ ఇస్తారు. ఓ వ్యక్తి ₹ 120, 80 విలువ ఉన్న పుస్తకాల్ని కొన్నట్లైతే ఆ వ్యక్తికి లభించిన డిస్కౌంట్?

1) 15%  2) 16%  3) 20%  4) 10%

SAKSHI

41. తండ్రి, తల్లి ఇద్దరు పిల్లలు ఉన్న ఓ కుటుంబం దుస్తుల దుకాణానికి వెళ్లింది. తండ్రి, మిగిలిన ముగ్గురికి ₹ 1,500లు విలువైన దుస్తుల కొని, తనకు మాత్రం మొత్తం నలుగురికి కలిపి వెచ్చించిన దాని సరాసరికి ₹ 150 తక్కువ ఖర్చు పెట్టాడు. దుస్తులకు వెచ్చించిన మొత్తం?

1) ₹ 1,800 లు  2) ₹ 1,850 లు  3) ₹ 1,900 లు  4) ₹ 1,950 లు

42. భుజాలు 2:3 నిష్పత్తిలో ఓ దీర్ఘచతురస్రం వైశాల్యం 150 చ.సెం.మీ., ఆ దీర్ఘచతురస్రం చుట్టుకొలత (సెం.మీ.)?

1) 25  2) 35  3) 40  4) 50

43. రెండు సంఖ్యల మొత్తం వర్గం ఆ సంఖ్యల వర్గాల మొత్తానికి సమానమైతే, వాటిలో ఓ సంఖ్య తప్పక తీసుకునే విలువ?

1) 0  2) 1  3) –1  4) 2

44. 2, 5, 10, 17......... వరుస క్రమంలో తర్వాత సంఖ్య?

1) 20  2) 26  3) 34  4) 27

45. ఇద్దరి విద్యార్థుల సరాసరి ఎత్తు 180 సెం.మీ. తర్వాత వారిలో ఒకరి ఎత్తు 2 సెం.మీ.లు తక్కువ అని గ్రహించినా వారి నిజమైన సరాసరి ఎత్తు ——— సెం.మీ.,?

1) 170  2) 180  3) 179  4) 181

46. 80 కి.మీ. దూరాన్ని ఓ రైలు 50 నిమిషాల్లో చేరుతుంది. దాని వేగం ——— Kmph.?

1) 170  2) 80  3) 120  4) 96

47. $\frac{(0.05)^2 - (0.02)^2}{0.003} =$

1) 0.03  2) 0.07  3) 0.08  4) 0.05

48. 16 మంది టైపిస్టులు రోజుకు 4 గంటల చొప్పున ఇచ్చిన పనిని 12 రోజుల్లో పూర్తి చేస్తారు. అదే పనిని 8 మంది రోజుకు 4 గంటల చొప్పున ——— రోజుల్లో పూర్తి చేస్తారు.?

1) 96  2) 24  3) 48  4) 36

**49. 120 ÷ 4 ÷ 2 ÷ 3 =**

1) 12 2) 10 3) 15 4) 5

**50. 24, 8, 10 లతో భాగించగల్గే కనిష్ట సంఖ్య?**

1) 12 2) 240 3) 120 4) 48

**51. గోపాల్ జీతం రాముని జీతాని కంటే 25% తక్కువ. గోపాల్ జీతం కంటే రాముని జీతం ఎంత ఎక్కువ(%)?**

1) $33\frac{1}{3}\%$ 2) 33% 3) 75% 4) 125%

**52 నుంచి 60 ప్రశ్నల్లో ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానాలున్నాయి. వాటిలో తర్కబద్ధమైన, సరైన సమాధానాన్ని గుర్తించండి.**

**52. రాముడు 600, సీత 400 పదాలను 10 నిమిషాల్లో టైపు చేస్తారు. వారిద్దరు కలిసి 4000 పదాలను ఎన్ని నిమిషాల్లో టైపు చేస్తారు?**

1) 30 నిమిషాలు 2) 40 నిమిషాలు 3) 50 నిమిషాలు 4) 60 నిమిషాలు

**53. రాముడు ఉత్తర దిక్కులో 4.5 కి.మీ. ప్రయాణం చేసి తర్వాత ఎడమవైపునకు తిరిగి 3.5 కి.మీ. ప్రయాణం చేశాడు. ఆ తర్వాత మళ్లీ ఎడమవైపునకు తిరిగి 3.5 కి.మీ. ప్రయాణం చేశాడు. ఇప్పుడు రాము మొదట బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఉన్నాడు?**

1) 4.5 కి.మీ. 2) 8 కి.మీ. 3) 3.5 కి.మీ. 4) 12.5 కి.మీ.

**54. ఐదుగురు బాలికలు ఒకే వరుసలో కూర్చున్నారు. A బాలిక B కి కుడివైపున కూర్చుంది. C బాలిక Bకి ఎడమ వైపున, D కి కుడివైపున కూర్చుంది. A బాలిక E కి ఎడమవైపున కూర్చుంది. ఎడమ వరుసలో మొదట కూర్చున్న బాలిక ఎవరు?**

1) A 2) B 3) D 4) C

**55. భారతదేశం లౌకిక దేశం?**

1) భారతదేశం మత వ్యతిరేక దేశం 2) భారతదేశానికి మతం లేదు

3) భారతదేశం నాస్తిక దేశం 4) మత విషయంలో భారతదేశం తటస్థం

56. 10 రోజుల్లో 10 మంది పనివాళ్లు 10 గుంటలు తవ్వితే, 20 గుంటల్ని 40 మంది తవ్వడానికి ఎన్ని రోజులు పడుతుంది?

1) 40 రోజులు 2) 20 రోజులు 3) 10 రోజులు 4) 5 రోజులు

57. కింది వరుసలో తప్పు సంఖ్యను గుర్తించండి?

1) 9 2) 14 3) 25 4) 36

58. A, B, C, D, E, F అనే ఆరుగురు కుటుంబ సభ్యులు కలిసి ప్రయాణం చేస్తున్నారు. C కొడుకు B అయితే B తల్లి C. A, C దంపతులు. C సోదరుడు E. A కుమార్తె D. B సోదరుడు F. ఆ కుటుంబంలో ఎంతమంది మగవాళ్లు ఉన్నారు?

1) 2 2) 3 3) 4 4) 5

59. లీపు సంవత్సరం కాని ఓ సంవత్సరం జనవరి ఒకటో తేదీ సోమవారం అయితే అదే సంవత్సరం డిసెంబర్ 31 తేదీ ఏ వారం అవుతుంది?

1) సోమవారం 2) బుధవారం 3) శుక్రవారం 4) శనివారం

60. ఓ ఫోటోలో ఉన్న వ్యక్తి (ఆమె)వైపు చూపిస్తూ ఒకామె ఇలా అన్నది. 'నాకు సోదరుడు కాని సోదరి కాని లేరు. ఆ ఫోటోలో ఉన్న ఆమె తల్లి మా అమ్మ కుమార్తె'. అయితే ఫోటోలోని వ్యక్తి ఎవరు?

1) ఆమె 2) ఆమె తల్లి 3) ఆమె కుమార్తె 4) ఆమె పిన్ని

కింది ప్రశ్నల్లో ఒక్కొక్కటి నాలుగేసి వాక్యాల్లో ఉన్నాయి. ఇచ్చిన క్రమాల్లో , వాక్యాల మధ్య ఏ విధమైన అన్వయం కానీ, సంబంధం కానీ లేదు. వాటిని ఒక క్రమంలో పెట్టినపుడు అంతా సరిగా, అర్థవంతంగా ఉంటుంది. వీటిని పరిశీలించి సరైన సమాధానాలు గుర్తించండి.

61. 1. కాఫీ తాగడం వల్ల ఆకలి దెబ్బ తింటుంది.

2. దక్షిణ భారతీయుల్లో చాలా మందికి ఈ అలవాటుంది.

3. వారిలో చాలామంది తమ పిల్లలకూ ఈ అలవాటు చేస్తారు.

4. అందువల్ల కనీసం పిల్లలకైనా కాఫీ ఇవ్వకపోవడం మంచిది.

1) 1, 4, 2, 3 2) 3, 4, 1, 2 3) 2, 3, 1, 4 4) 2, 4, 1, 3

62. 1. అనుభవంతో పెద్దలు చెప్పిన విషయాలను అనుసరించడమే క్రమశిక్షణ.

2. క్రమశిక్షణ అందరికీ అవసరమే.

3. కాబట్టి జీవితంలో క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలి.

4. అదే మనకు శ్రీరామ రక్ష.

1) 2, 3, 1, 4 2) 3, 2, 4, 1 3) 4, 3, 1, 2 4) 2, 1, 3, 4

63. 1. ఎన్నో ఏళ్లుగా చంద్రుని్న చేరాలని కలలు కంటూ వచ్చాడు.

2. విజ్ఞానశాస్త్రం దీన్ని సాధ్యం చేసింది.

3. ఎట్టకేలకు మానవుని కల నిజమైంది.

4. తత్ఫలితంగా ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై కాలు మోపాడు.

1) 4, 2, 1, 3 2) 3, 4, 2, 1 3) 1, 2, 4, 3 4) 2, 4, 1, 3

64. 1. అవి తీరే కోరికలైతే ఫర్వాలేదు.

2. ప్రతి మనిషికి ఏవో కొన్ని కోరికలుంటాయి.

3. కాని తీరని కోరికలై అవి జీవితమంతా వేధిస్తాయి.

4. కాబట్టి ఈ విషయంలో తగిన వివేకం అవసరం.

1) 3, 1, 4, 2 2) 1, 2, 3, 4 3) 2, 1, 3, 4 4) 3, 4, 1, 2

65. 1. సంతోషం, దుఃఖం వంటి భావాలను వ్యక్తం చేస్తే అది నృత్యం అవుతుంది.

2. కేవలం లయాత్మకమైనపుడు దీన్ని నృత్యం అంటారు.

3. నాట్యం దృశ్య కళ.

4. ఇతి వృత్తం కూడా అంటే అది నాట్యం అవుతుంది.

1) 3, 2, 1, 4 2) 3, 4, 2, 1 3) 1, 2, 3, 4 4) 4, 3, 2, 1

66. 1. కానీ ఇసుకలో పడిన వాన చినుకు రూపమే లేక ఇంకిపోతుంది.

2. అయోగ్యులకు చేసిన దానం ప్రకాశించదు.

3. ముత్యపుచిప్పలో పడిన వానచినుకు ముత్యంగా మారుతుంది.

4. యోగ్యులైన వారికి చేసిన దానం ప్రకాశిస్తుంది.

1) 2, 1, 4, 3 2) 2, 3, 1, 4 3) 4, 2, 3, 1 4) 1, 2, 4, 3

67. 1. 1981లో ఆపిల్‌ను పంపింది.
2. 1978లో 'భాస్కర' అనే ఉపగ్రహాన్ని పంపింది.
3. రోదసిలోకి 'ఆర్యభట్ట' అనే ఉపగ్రహాన్ని మొదటిసారిగా భారతదేశం 1975లో పంపింది.
4. 1982లో 'ఇన్‌సాట్-ఏ'ను పంపింది.
1) 2, 4, 3, 1 2) 3, 2, 1, 4 3) 1, 3, 4, 2 4) 4, 1, 2, 3

68. 1. నాగోబా జాతరలో గుసాడి నృత్యం ఓ ప్రత్యేకత.
2. నాగోబా జాతర గోండు జాతి గిరిజనుల జాతర.
3. ఈ నృత్యం చూడాల్సిందే కాని చెప్పడానికి వీలు కాదు.
4. గోండు ప్రజల సంస్కృతికి ఈ నృత్యం అద్దం పడుతుంది.
1) 1, 2, 3, 4 2) 2, 1, 3, 4 3) 1, 4, 2, 3 4) 2, 1, 4, 3

69. 1. కన్యాశుల్కం నాటకం రాసి గురజాడ సంఘ సంస్కర్తగా ప్రసిద్ధి పొందారు.
2. వెంటనే బాల్య వివాహం అనే దురాచారాన్ని రూపుమాపడం కోసం కన్యాశుల్కం రచించారు.
3. గురజాడ అప్పారావు సంఘంలోని దురాచారాల్ని నిశితంగా సమీక్షించి తీవ్రమైన మనఃక్షోభ పొందారు.
4. వాటిని ఎలా పోగొట్టాలో బాగా ఆలోచించారు.
1) 1, 3, 4, 2 2) 2, 3, 1, 4 3) 3, 4, 2, 1 4) 4, 2, 1, 3

70. 1. తత్ఫలితంగా పంచవర్ష ప్రణాళికలను తయారుచేశారు.
2. నెహ్రూ మార్గాన్నే ఆ తర్వాత వచ్చిన ప్రధానులూ అనుసరిస్తూ వచ్చారు.
3. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జవహర్‌లాల్ నెహ్రూ దేశాన్ని ఎలా అభివృద్ధి చేయాలో బాగా ఆలోచించారు.
4. వాటిని అమలు చేయడం వల్ల దేశం ఎంతో అభివృద్ధి చెందుతోంది.
1) 3, 1, 4, 2 2) 4, 2, 3, 1 3) 1, 2, 4, 3 4) 2, 3, 1, 4

71. 1. హుయాన్‌త్సాంగ్ రాసిన విషయాలను బట్టి ఆనాటి స్థితిగతులు తెలుసుకోవచ్చు.
2. ప్రజారంజకంగా రాజ్యాన్ని పాలించిన వారిలో శ్రీహర్షుడు పేరు పొందలేదు.
3. హుయాన్‌త్సాంగ్ బౌద్ధ విహారాలను, నలంద మొదలైన మహావిద్యాలయాలను దర్శించి ఎన్నో విశేషాలు రాశాడు.

4. అతని కాలంలో హుయాన్‌త్సాంగ్ అనే చైనా యాత్రికుడు మన దేశాన్ని సందర్శించేవాడు.

1) 4, 3, 2, 1 2) 2, 4, 3, 1 3) 1, 3, 2, 4 4) 3, 1, 4, 2

72. 1. మనకు ఆంగ్లేయ పరిపాలన ఫలితంగా నేటి విద్యా విధానం సంక్రమించింది.

2. మన కృషికి విదేశాల్లోనూ గుర్తింపు దక్కుతోంది.

3. దానివల్ల ఆధునిక విజ్ఞానశాస్త్రంలో బాగా కృషి చేయగల్గుతున్నాం.

4. మన దేశంలో చాలా కాలంగా తర్కవ్యాకరణాధి శాస్త్రాలను అధ్యయనం చేస్తూ ఉండేవారు.

1) 4, 1, 3, 2 2) 3, 2, 4, 1 3) 1, 2, 4, 3 4) 2, 4, 3, 1

73. 1. విశ్వనాథ సత్యనారాయణ రచనలన్నింటిలో రామాయణ కల్పవృక్షం ప్రసిద్ధి పొందింది.

2. విశ్వనాథ సత్యనారాయణ చిన్నప్పటి నుంచి కావ్యాలు రాస్తూ ఉండేవారు.

3. ఆయన వందకు పైగా పద్య కావ్యాలు, నవలలు, నాటకాలు మొదలైన రచనలు చేశారు.

4. జ్ఞానపీఠ పురస్కారాన్ని పొందిన ఆయన కీర్తిశేషులయ్యారు.

1) 2, 3, 1, 4 2) 3, 4, 2, 1 3) 4, 3, 2, 1 4) 1, 4, 3, 2

74. 1. ఆమె వారిని ఎదిరించి సమర్థవంతంగా పరిపాలించింది.

2. స్త్రీని చక్రవర్తిగా అంగీకరించలేని సామంతులు ఎన్నో ఆటంకాలు కలిగించారు.

3. కాకతీయులు ఓరుగల్లు రాజధానిగా ఆంధ్ర దేశాన్ని పాలించారు.

4. గణపతిదేవ చక్రవర్తి తర్వాత రుద్రమదేవి బాగా ప్రసిద్ధి గాంచింది.

1) 4, 2, 3, 1 2) 1, 3, 4, 2 3) 3, 4, 2, 1 4) 2, 4, 3, 1

75. 1. ఇటీవల కాలంలో ఈ సాహిత్యానికి ప్రాచుర్యం లభించింది.

2. పండితులు ఒకప్పుడు ఈ సాహిత్యాన్ని ఆదరించేవారు కాదు.

3. వారి మధ్య మౌఖిక ప్రచారంలో ఉండేదే జానపద సాహిత్యం.

4. జనపదాల్లో అంటే గ్రామాల్లో నివసించేవారు జానపదులు.

1) 1, 3, 4, 2 2) 2, 4, 3, 1 3) 3, 1, 2, 4 4) 4, 3, 2, 1

76. 1. ఈయన ఆస్థానంలోనే అష్టదిగ్గజ కవులు ఉండేవారని ప్రసిద్ధి.

2. పెద్దన రాసిన మనుచరిత్ర రాయలకే అంకితం ఇచ్చారు.

3. వారిలో పెద్దనకు ఆంధ్రకవితా పితామహుడనే బిరుదు ఉంది.

4. శ్రీకృష్ణదేవరాయలు విజయనగర రాజుల్లో అగ్రగణ్యుడు.

1) 1, 4, 3, 2 2) 4, 1, 3, 2 3) 3, 4, 1, 2 4) 2, 1, 3, 4

77. 1. సహనమే సంస్కృతి అన్న రాధాకృష్ణన్ మాట అందరికీ శిరోధార్యం.

2. వివిధ భాషా సంస్కృతి మధ్య విభేదాలు ఏర్పడవచ్చు.

3. కాని అభిప్రాయ భేదాలు ఘర్షణలకు దారి తీయకూడదు.

4. సమన్వయ దృక్పథంతోనే సమస్యలను పరిష్కరించుకోవాలి.

1) 2, 3, 4, 1 2) 4, 3, 1, 2 3) 1, 4, 3, 2 4) 3, 1, 2, 4

78. 1. లాల్‌బహదూర్ శాస్త్రి ఆ తర్వాత ప్రధానమంత్రి అయ్యాడు.

2. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ.

3. ఆయన జైకిసాన్, జైజవాన్ నినాదాన్ని ఇచ్చారు.

4. అయితే అచిర కాలంలోనే తాష్కెంట్‌లో మరణించాడు.

1) 4, 2, 1, 3 2) 3, 1, 4, 2 3) 1, 4, 3, 2 4) 2, 1, 3, 4

79. 1. అందుకే యువతను నిర్మాణాత్మక కార్యకలాపాల్లో ప్రవేశపెట్టాలి.

2. దీనికి ప్రధాన కారణం పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్య.

3. సినిమాల ప్రభావమూ యువత మీద ఎక్కువే.

4. యువతలోనే నేరప్రవృత్తి చాలా ఎక్కువ అవుతుంది.

1) 4, 2, 3, 1 2) 1, 4, 2, 3 3) 2, 1, 4, 3 4) 3, 2, 1, 4

80. 1. అయితే కేవలం చట్టాల వల్ల ఈ సమస్య పరిష్కారం కాదు.

2. వరకట్న సమస్య మన సమాజాన్ని పట్టి పీడుస్తున్న దురాచారం.

3. యువతీ యువకులు దీన్ని నిర్మూలించడానికి దీక్ష పూనాలి.

4. ప్రభుత్వమూ దీని నిర్మూలనకు ఎన్నో చట్టాలు చేసింది.

1) 3, 1, 2, 4 2) 4, 1, 2, 3 3) 2, 3, 4, 1 4) 1, 4, 3, 2

కింది గద్యభాగం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు  సరైన సమాధానం గుర్తించండి.

ఓ ఉద్యమం చక్కగా వ్యాప్తి చెందడానికి వాఙ్మయం చాలా శక్తివంతమైన సాధనమని భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర నిరూపిస్తుంది. మన దేశీయులను మేలుకొల్పిన ప్రప్రథముల్లో స్వామి దయానంద సరస్వతి ముఖ్యుడు. ఆయన రాసిన 'సత్యార్థప్రకాశిక' బహు భాషల్లోకి అనుదించడం వల్ల అసంఖ్యాకులైన ప్రజల హృదయాల్లో భారతదేశ వ్యక్తిత్వం ప్రపంచానికి తేటతెల్లమైంది. రాజరామ్మోహన్‌రాయ్ ప్రబోధం చేసిన ఈశ్వరచంద్ర విద్యాసాగర్  వంగ దేశంలో  భారతీయుల్లో చైతన్యాన్ని కలుగుజేశాడు. రఘుపతి వెంకటరత్నం నాయుడు, వీరేశలింగపంతులు మొదలైనవారి ద్వారా ఆంధ్ర దేశాన బ్రహ్మ సమాజ ప్రభావం ఎక్కువైందని చెప్పొచ్చు. వీరేశలింగానిది సంఘ సంస్కరణ దృక్పథం. 'ఆంధ్ర పత్రిక' స్థాపించిన దేశోద్ధారక, విశ్వదాత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఆంధ్ర దేశంలో రాజకీయ చైతన్యాన్ని కలుగుచేయడానికి ఎక్కువ కృషి చేశారు. ఆంధ్ర దేశంలో ఏకైక దినపత్రిక 'ఆంధ్ర పత్రిక' స్వాతంత్ర్యోద్యమ బీజాలను ప్రజల్లో నాటింది. రాజకీయ ప్రబోధం గావించిన పత్రికల్లో 'కృష్ణాపత్రిక' మొట్టమొదటిది. గురజాడ, రాయప్రోలు కవీంద్రులు యువకులకు మార్గదర్శకులయ్యారు.  గరిమెళ్ల సత్యనారాయణ కృష్ణా పత్రికలో తమ గేయాల ద్వారా సత్యాగ్రహ ఉద్యమ ప్రబోధాన్ని చేశాడు. 'దేశమంటే మట్టి కాదోయ్', వీర గంధము తెచ్చినారము', భరత ఖండంబు చక్కని పాడియావు' అని పాడిన గురజాడ, తుమ్మల, చిలకమర్తి ప్రభృతుల పద్యాలు ఆంధ్రుల్ని ఉద్రూతలూగించాయి.  ఉన్నవ లక్ష్మీనారాయణ  'మాలపల్లి' నవల ప్రజల్లో స్వాతంత్ర్యోద్యమ భావాన్ని ప్రచారం చేసింది.

**81. ఉద్యమం వ్యాప్తి చెందడానికి సాధనం?**

1) భాష 2) కవిత 3) గ్రంథం 4) వాఙ్మయం

**82. మన దేశీయుల్ని మేలుకొల్పిన ప్రథముల్లో ముఖ్యులు?**

1) స్వామి
2) స్వామి దయానంద
3) సరస్వతి
4) స్వామి దయానంద సరస్వతి

**83. భారతదేశ గొప్పదనాన్ని ప్రపంచానికి తెలియజేసిందెవరు?**

1) రాజారామ్మోహన్‌రాయ్
2) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
3) వివేకానంద
4) బంకించంద్ర ఛటర్జీ

84. రాజారామ్మోహన్‌రాయ్ ప్రభోధించిందెవరిని?

1) ఈశ్వరచంద్ర  2) ప్రేమ్‌చంద్  
3) కేశవచంద్ర విద్యాసాగర్  4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

85. కందుకూరి వీరేశలింగం దృక్పథం?

1) సంస్కరణ  2) సంఘోద్యమం  
3) సంఘ సంస్కరణ  4) ఉద్యమం

86. ఆంధ్ర పత్రికను స్థాపించించెవరు?

1) దేశోద్ధారకుడు  2) నాగేశ్వరరావు  
3) కాశీనాధుడు  4) కాశీనాధుని నాగేశ్వరరావు

87. ఆంధ్ర దేశంలో స్వాతంత్ర్యోద్యమ ప్రబోధం గావించిన మొట్టమొదటి పత్రిక?

1) ఆంధ్ర పత్రిక  2) ఆంధ్రభూమి  
3) కృష్ణాపత్రిక  4) ఆంధ్రజ్యోతి

88. సత్యాగ్రహ ఉద్యమ ప్రబోధకుడు?

1) గరిమెళ్ల  2) సత్యనారాయణ  
3) గరిమెళ్ల సత్యనారాయణ  4) వీళ్లెవరు కాదు

89. 'భరత ఖండంబు చక్కని పాడియావు' పద్యం ఎవరిది?

1) తుమ్మల  2) గురజాడ  3) చిలకమర్తి  4) గరిమెళ్ల

90. 'మాలపల్లి' నవలా రచయిత?

1) నారాయణ  2) లక్ష్మీనారాయణ  
3) లక్ష్మీకాంతం  4) ఉన్నవ లక్ష్మీ నారాయణ

కింది గద్యభాగం చదివి, ప్రశ్నలకు వాటి కింద ఇచ్చిన నాల్గింటిలో సరైన జవాబును గుర్తించండి.

విజ్ఞాన శాస్త్రజ్ఞులు చిరకాలం నుంచి టెలివిజన్ మీద పరిశోధన చేస్తూ వచ్చారు. 1880లో అమెరికా శాస్త్రజ్ఞుడు కేర్ దీనిపై మొట్టమొదటిసారి ఆలోచన చేశాడు. తర్వాత క్రీ.శ. 1884లో పాల్‌నిప్‌కా అనే జర్మన్ విజ్ఞాని టెలివిజన్‌పై కొంత పరిశోధన చేశాడు. ఇతను రాట్నం లాంటి ఒక చక్రాన్ని తయారుచేశాడు. చక్రానికి రంధ్రాలు కొట్టాడు. చక్రం చుట్టూ తిరిగేటప్పుడు కాంతి ఎదుటి వస్తువు మీద చుక్కలాగా కన్పించింది. చక్రం ఒక చుట్టు పూర్తిగా తిరిగేటప్పటికి ఎదురుగానున్న వస్తువంతా ఈ రంధ్రాల ద్వారా ప్రతిబింబించింది. ఈ సూత్రాన్ని ఆధారం చేసుకొని టెలివిజన్‌పై అనేకమంది పరిశోధన చేశారు.

నిప్‌కా చక్రం మీద క్రీ.శ. 1920లో చార్లెస్ ఎఫ్. జెంకిన్స్ పరిశోధన చేసి టెలివిజన్ తయారుచేసి చూపించాడు. ఆ టెలివిజన్‌లో బొమ్మలు స్పష్టంగా రాలేదు. దీన్ని మరింత మెరుగుపరిచాడు జ్వోరికిస్. ఆ తర్వాత క్యాంబెల్, స్వింటన్ మొదలైనవారు కృషి చేసి చిట్టచివర 1927లో టెలివిజన్‌కు మంచి రూపం ఇచ్చారు. తర్వాత ఆర్.సి.ఎ., సి.బి.ఎస్. మొదలైన కంపెనీలు వ్యాపార నిమిత్తం టెలివిజన్ సెట్లను విపరీతంగా తయారుచేశాయి. టెలివిజన్ స్టూడియోలో ప్రసారం జరిగేటప్పుడు ఆర్తికాన్ ట్యూబు సహాయంతో ప్రతి ఫోటో 525 నిలువు చారలుగా చీలిపోతుంది. ఒక్కొక్క చీలికలో దాదాపు 600 చుక్కలుంటాయి. ఈ చీలిక ఎంత పలుచగా ఉంటే టెలివిజన్‌లో ఫోటో అంత స్పష్టంగా కన్పిస్తుంది. ఒక్క సెకనులో 30 సార్లు ఈ చీలిక జరుగుతుంది. కాంతి రేఖలు ఈ చీలికలను విద్యుత్ తరంగాలుగా మార్చి ప్రసారం చేస్తాయి. ఈ సెట్టులో ఉన్న క్యాథోడ్ రే ట్యూబ్, తరంగాలన్నిటిని కాంతి రేఖలు, ధ్వని తరంగాలుగా మార్చుతుంది. అప్పుడు మనకి టెలివిజన్ తెరపై బొమ్మ కన్పిస్తుంది. మాట విన్పిస్తుంది. ఈ రోజున టెలివిజన్ ఉపయోగాన్ని గురించి ప్రత్యేకంగా వివరించాల్సిన పని లేదు. ఇటీవల విద్యా బోధనకు కూడా టెలివిజన్‌ను బాగా ఉపయోగిస్తున్నారు. అనుభవనీయుడైన ఉపాధ్యాయుడు టెలివిజన్ తెరమీద చెబుతుంటే ఇంట్లోనూ పాఠం విని నేర్చుకోవచ్చు.

భారతదేశంలో 1959లో ప్రయోగాత్మకంగా టెలివిజన్ ప్రారంభమైంది. దీనికి యునెస్కో, ఫోర్డు సంస్థలు ఎంతో సహాయం చేశాయి. సెకండరీ పాఠశాల స్థాయిలో విద్యా బోధన గ్రామసీమల అభివృద్ధి, సమాజ వికాసం మొదలైన విషయాలపై ప్రసారాలు జరుగుతున్నాయి. పథకం మంచి ఫలితాలను ఇవ్వడంతో దీన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**91. టెలివిజన్ గురించి ఆలోచించినవాడు?**

1) నిప్‌కా 2) కేర్ 3) చార్లెస్ 4) జ్వోరికిస్

92. టెలివిజన్‌పై కొంత పరిశోధన చేసిన విజ్ఞాని?

1) అమెరికా విజ్ఞాని 2) ఫ్రాన్స్ విజ్ఞాని 3) రష్యా విజ్ఞాని 4) జర్మన్ విజ్ఞాని

93. చక్రం మీద టెలివిజన్ చూపినవాడు?

1) క్యాంబెల్ 2) కేర్
3) చార్లెస్ ఎఫ్. జంకిన్స్ 4) వర్డ్స్‌వర్త్

94. టెలివిజన్‌కు మెరుగుదిద్దినవాడు?

1) షేక్స్‌పియర్ 2) కిట్టెల్ 3) సి.పి. బ్రౌన్ 4) జ్యోరికిన్

95. టెలివిజన్ తయారు చేసిన కంపెనీ?

1) ఆర్.టి.సి. 2) ఆర్.పి.ఏ 3) ఆర్.సి.ఏ 4) ఆర్.ఏ.సి

96. టెలివిజన్ ప్రసారానికి సహాయం?

1) టెస్ట్‌ట్యూబ్ 2) గ్యాస్‌ట్యూబ్ 3) ఆర్తికాన్‌ట్యూబ్ 4) ప్లాస్టిక్‌ట్యూబ్

97. చీలికలలో చుక్కలు?

1) 525 2) 600 3) 700 4) 605

98. ఒక్క సెకనులో జరిగే చీలికలు?

1) 55 2) 65 3) 30 4) 56

99. టెలివిజన్ దేనికి బాగా ఉపయోగిస్తున్నారు?

1) ప్రకటనలకు 2) సినిమాలకు 3) విద్యా బోధనకు 4) మానసోల్లాసానికి

100. భారతదేశంలో టెలివిజన్ ప్రారంభించిన సంవత్సరం?

1) 1939 2) 1859 3) 1995 4) 1959